ప్రచురణ తేదీ : 06-17-2019 రచయిత పేజీని సమర్పించినవారు:____

# దాశరథి కృష్ణమాచార్య

## ప్రస్తావన

డా. బూర్గుల రామకృష్ణరావుగారు
(హైదరాబాదు ముఖ్యమంత్రి)

శ్రీ దాశరథి బాల్యమునుండియే ప్రతిభావంతమైన కవితను వ్రాయుచు ఆంధ్రలోకమునకు సుపరిచితులయినారు. ఆయన కవిత చాల కాలమునుండి నా హృదయము నాకర్షించుచు వచ్చినది. 'మహాంధ్రోదయము' న నీ యువకవి వ్రాసిన ప్రతి కావ్య ఖండము చదువగ చదువగ నమృత గుళికవలె హృదయానందకరముగ నుండును. మహాకవి - కాదగుట కనువైన కవితాబీజము ఈకవిలో వర్ధిల్లుచున్నదనుట కీకావ్యము ఒరగల్లాగా నున్నది. తెలంగాణమునుగూర్చి యీ కవి యాలపించిన గేయములు, పద్యములు కర్ణపేయములుగా నున్నవి. రాష్ట్రీ స్వాతంత్ర్యోద్యమములో దేశమునకు దూరమున నుండక మాతృభూమి పారతంత్ర్య విముక్తికై తన కవితద్వారా అమోఘమైన కృషినలిపి కారాగారవాస క్లేశములనుగూడ ననుభవించిన దేశభక్తుడు దాశరథి. ఆంధ్ర సాహిత్యలోకమునకు మకుటాయమానులయిన కీ. శే. శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారి కీకావ్యము సంకిత మొనర్చుట ఈ కవిశేఖరుని యుచితజ్ఞతను చాటుచున్నది. ఇందలి కావ్య ఖండములలో తెలంగాణా, శిల్పి, తెలంగాణావిముక్తి, తెలంగాణా తల్లి, పౌషలక్ష్మి, కపోతసందేశము, మంజీర యమునవి విసర్గ భావవాహులై కావ్యమంతయు మహాస్రవంతి వలె సత్యంతాహ్లాదకరంబై యల

రాచు చున్నది. రచన, శైలి మున్నగునవి యీ కవి సాహిత్యవ్యక్తిత్వ స్ఫూర్తిని, రస భావాలంకారాదులు ప్రతిభా విశేషమును చాటుచున్నవి. బాల్యము నుండియు కవితాభ్యాస మొనర్చుచున్న ఈ కవితా తపస్వి కావ్యము సహృదయ హృదయానందకరముగ నున్నదనుటలో నతిశయోక్తి లవమైనను లేదు. ఈయన యితోధికముగ రచనలొనర్చి ఆంధ్రకవి శిరోమణియై తెలుగు పొలమును మహాకావ్యోద్యానములచే వెలయించుచు చిరతర కీర్తిని గడించుగాక!

హైదరాబాదు
30—8—1955.